


నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

మంగళవారం | 13 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10




# నేడు మేడిగడ్డకు సీఎం రేవంత్ రెడ్డి రాక

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

సరిహద్దు ప్రాంతాల్లో భారీగా పోలీసు భలగాలు





భూపాలపల్లి ప్రతినిధి/మహాదేవపూర్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి కుంగు బాటు పరిచించడానికి మంగళవారం నాడు ముఖ్యమంత్రి హోదాలో మొదటి సరిగా రేవంత్ రెడ్డి, రానిన్న నేపథ్యంలో మేడిగడ్డ వద్ద ఉతకంఠ నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు అధికార పార్టీ ఎమ్మెల్యే లు మేడిగడ్డకు రానున్నారు, ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు మేడిగడ్డ వద్దే నే రెండు రోజులుగా పనులను పర్యవేక్షిస్తున్నారు. మేడిగడ్డ ప్రాంతం మిగతా 2లో..

## వెయ్యి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు



హన్మకొండ టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : హన్మకొండ జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మకమైన వేయి స్తంభాల దేవాలయంలో మాఘ మాసం మొదటి సోమవారం సందర్భంగా రుద్రేశ్వర స్వామికి ఆలయ అర్చకులు పుష్పాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సైతం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి

బలగాలు కుబింగ్ చేస్తుండగా

ఘటన చోటుచేసుకుంది

సీఎం మేడిగడ్డ పర్యటన ముందు విషాదం

3లో



## పారిశుద్ధ్యంపై పట్టింపేది...!



పంట కాలువలోకి మలమూత్ర విసర్జన

వ్యర్థాలను వదులుతున్న వైనం

ఆ' పాఠశాలపై అధికారులకు

అంత మమకారం ఎందుకో

దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న రైతులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు

2లో



## నేడు మేడిగడ్డకు సిఎం రేవంత్ రెడ్డి రాక

మొదటి పేజీ తరువాయి..

పోలీసుల అధీనంలో తీసుకున్నారు, మేడిగడ్డ బ్యారేజి రెండు రాష్టాలు మహారాష్ట్ర, తెలంగాణా సరిహద్దు ప్రాంతం మైనందున పోలీసు బలగాలు భారీ ఎత్తున మొహరించాయి.సిఎం మంగళవారం మధ్యాహ్నం మేడిగడ్డ కు చేరుకొనున్నారు. బ్యారేజి వద్ద జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఇంటెలిజెన్స్ డి జి శ్రీనివాస్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే తో పాటు మహారాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఇరిగేషన్ కార్యాలయం లో మకాం వేసి సమీక్షిస్తున్నారు.నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే స్పెషల్ పార్టీ బలగాలు కుంబింగ్ చేపట్టాయి.ప్రధాన రహదారి పై ఉన్న కలవర్టులను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.సిఎం పర్యటన లో ఎలాంటి అవాంఛనియా సంఘటలు జరగకుండా అడుగు అడుగున పోలీస్ లు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఇంటర్మీడియట్ , పదో తరగతి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి



ఖిలా వరంగల్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షకు 26 సెంటర్స్ లలో 12,620 మంది పరీక్షలకు హాజరవుతారని, అలాగే పదో తరగతి పరీక్షలకు 54 సెంటర్లలో 9455 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాస్తారని చెప్పారు. విద్యార్థులు దూర ప్రాంతాల నుండి ఆర్టీసి బస్సులలో పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సులను అందుబాటులో ఉంచాలని, పరీక్షా హాలులో విద్యార్థిని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. త్రాగునీటి వసతి, పరిశుభ్రత నిర్వహణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రశ్నాపత్రాలను పోలీసు బందొబస్తు ద్వారా పరీక్షా కేంద్రాలకు, పరీక్ష ముగిసిన తర్వాత పోస్టల్ శాఖకు జవాబు పత్రాలను సీల్ చేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో తరలించాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు న విధులు నిర్వహిం చాలని, జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై పట్టింపేది...!

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పారిశుధ్యం పై అధికారులకు పట్టింపు లేకుండా పోయింది. ఒకవైపు ప్రభుత్వం గ్రామాలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య వారోత్సవాలను సైతం నిర్వహిస్తుంది. అందులో భాగంగా గ్రామాలలోని స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తో పారిశుద్ధ్య కార్యక్రమాలను సైతం చేపట్టారు. సర్కారు తుమ్మ, జిల్లేడు, వయ్యారి భామ లాంటి పిచ్చి మొక్కలను సైతం తొలగించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి సైడ్ డ్రైనేజీలను సైతం శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాని గ్రామాలలోకి వెళ్లి అధికారులు మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదనే విమర్శలు బహటంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా చెన్నారావుపేట మండల కేంద్రంలో సిద్ధార్థ గురుకుల హై స్కూల్ యాజమా న్యం వారు ఏకంగా మల మూత్ర విసర్జన వ్యర్థాలను పంట కాలువలోకి యదేచ్ఛగా వదులుతున్నారు. అయినా సంబంధిత అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని గ్రామస్తులు బాహాటంగా ఆరోపిస్తున్నారు.ఇదే



పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు సుమారు 1200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో 400కు పైగా విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారు. పాఠశాల, హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు ప్రతిరోజు వదిలిన మలమూత్ర విసర్జన వ్యర్థాలను పైపుల ద్వారా పాఠశాల పక్కనే ఉన్న పంట కాలువలోకి వదులుతున్నారు. దీంతో పంట కాలువలోని నీరంతా కలుషితమవుతుందని ఆ కలుషితమైన నీటిని పంటల సాగుకు ఉపయోగించుకోవాల్సి వస్తుందని ఈ కలుషితమైన దుర్గంధ భరితమైన నీటిని పంటల సాగుకు ఉపయోగించడం వల్ల పంటలు సరిగా పండడం లేదని చుట్టుపక్కల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మలమూత్ర విసర్జన వ్యర్థాలను వదలడం ద్వారా దుర్గందం వెదజల్లుతుందని దాని పక్కనే నడుస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల కళాశాల (దుగ్గొండి) విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుర్గంధంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఎన్ని మార్లు సంబంధిత అధికారులకు, గతంలో గ్రామపంచాయతీ పాలకులకు చెప్పిన పట్టించుకోలేదని ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. మరి సిద్ధార్థ గురుకుల హై స్కూల్ పాఠశాల యాజమాన్యం పై అధికారులు అంత మమకారం ఎందుకు చూపిస్తున్నారోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి సిద్ధార్థ పాఠశాల యాజమాన్యం వారు ప్రతి రోజు వదిలే మలమూత్ర విసర్జన వ్యర్థాలను పంట కాలువలోకి వదలకుండా సాగునీరు కలుషితం కాకుండా చూసి దుర్గంధ భరితం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని రైతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారు.

## వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి

# గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి

### బలగాలు కుబింగ్ చేస్తుండగా ఘటన చోటుచేసుకుంది

### సీఎం మేడిగడ్డ పర్యటన ముందు విషాదం





కాటారం, ఫిబ్రవరి 12, మేజర్ సూర్య న్యూస్:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తురుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ ప్రాం తంలో ఆదివారం కరెంట్ షాక్ తో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మేడిగడ్డకు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్ష తన మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటించనున్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్ పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నార నే సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ కు అందింది. దీంతో కానిస్టేబుల్ ప్రవీణ్ (32)అడవిలో మరికొందరు సిబ్బందితో కలిసి కూబింగ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో వణ్యప్రాణులు వేట కోసం విద్యుత్ తీగలు ప్రవీణ్ అనే కానిస్టేబుల్ తగలడంతో కరెంటు షాక్ గురయ్యాడు. వెంటనే ఆయనను భూపాలపల్లి లోని 100 పడకల ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని కరెంట్ షాక్ ట్రాప్ ను పెట్టిన నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.



## చంద్రు తండాలో బోరు పనులు ప్రారంభం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారు చంద్రు తండాలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు తిమ్మరాయిని పహాడ్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో బోరు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిడిఎఫ్ నిధులతో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరును వేసి చేతి పంపును అమర్చడం జరుగుతుందన్నారు. ఈ బోరును తండావాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాపారావు, జోర్నెస్, మహమ్మద్ నిజాం, హుజూర్, మంద నరేష్ మంద విజయ్, మంద రాజు, జోజి, రాయన్న, మంద యాకయ్య, సేవియా, హరిలాల్, చంద్రు, రవి, రమేష్, కిరణ్, హథిరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు రూ.70 వేలు అందజేత



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కంట మహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు పాపయ్యపేట గ్రామానికి చెందిన దాతలు బుడిగె మానస- సతీష్ గౌడ్ తల్లిదండ్రులు లక్ష్మీ,వెంకటయ్యగౌడ్, బ్రాహ్మణ పల్లి వాస్తవ్యులు ముందుకు వచ్చారు. విగ్రహ ఏర్పాటుకు రూ.70 వేలు అందించారు.అందుకు పాపయ్య పేట గౌడ సంఘం నుంచి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దమనిషి మేడి ప్రభాకర్ గౌడ్, కుల సంఘ అధ్యక్షులు కత్తి స్వామి గౌడ్, చిట్టి సంఘం అధ్యక్షులు బుడిగె నరేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు, బండి రమేష్ గౌడ్, కార్యదర్శి బుడిగె వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లుగౌడ్, సలహాదారులు తాళ్ల సమ్మయ్యగౌడ్ , బత్తిని ఏకాంతం గౌడ్, బొల్లెపల్లి శివాజీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పడ్డ ప్రెస్ క్లబ్బును ఘనంగా సన్మానించిన రాష్ట్ర ఎల్,హెచ్, పి,ఎస్ ఏక్ మంత్రో నాయకుడు

### వాంకుడోత్ మంగీలాల్ నాయక్



బయ్యారం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక,శ్రీ కోదండ రామచంద్రస్వామి,ఫంక్షన్ హాల్ లోఎల్, హెచ్,పి,ఎస్, ఏక్ మంత్రో రాష్ట్ర నాయకుడు వాంకుడోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో, నూతనంగా ఏర్పడ్డ ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.. ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నూతనంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన అధ్యక్ష ,కార్యదర్శులకు, మరియు కమిటీ సభ్యులకు, శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో జరిగే అన్ని సమస్యలపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పని చేయాలని సమస్యలు వెలికి తీయడంలో పాత్రికేయ మిత్రులు ఎప్పుడూ ముందు వరుసలో ఉండాలని ఉత్పన్నమైన సమస్యను పరిష్కార దిశగా అడుగులు వేసి ప్రజల మండలను పొందాలని వారు సూచించారు. అంతేకాకుండా జర్నలిస్టు మిత్రులకు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే ఆ సమస్యల పరిష్కార దిశగా మా ఎల్,హెచ్,పి, ఎస్,ఏక్ మంత్రో ఎల్లప్పుడూ వారికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీతా రామాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ



పర్వతగిరి (ఫిబ్రవరి12) సూర్య న్యూస్: పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు మాజీ సర్పంచ్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేశారు. అదే గ్రామానికి చెందిన కోదాటి కమలమ్మ-మాధవరావు గార్ల కుమారుడు కుమార్ రావు-సుధా దంపతులు గోత్రం: రేచర్ల, వడ్లకొండ గ్రామ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం 51,116/- అక్షరాల యాబై ఒక వెయ్యి నూట పదహార్లు నగదు రూపకంగా ఇచ్చినారు. వారిని వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన అడిషనల్ ఎస్పీ

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్)గా సి హెచ్ కుమార స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఛార్జ్ అనంతరం ఎస్పీ కార్యాలయం లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కుమార స్వామి కొత్తగూడెం, నారాయణపేట, ములుగు, ఖమ్మం జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహించారు.

### నేషనల్ ఇన్విటేషనల్ కరాటే పోటీల్లో

## ఏనుగల్లు విద్యార్థులు ముందంజ



పర్వతగిరి (ఫిబ్రవరి 12) సూర్య న్యూస్: ఈనెల ఫిబ్రవరి 11న నర్సంపేటలో నిర్వహించిన నేషనల్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్స్ షిప్ 2024 లో పర్వతగిరి మండలానికి చెందిన ఏనుగల్లు గ్రామ విద్యార్థులు పాల్గొని బంగారు వెండి మరీయు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాము అని శిక్షణా తరగతులు ఇచ్చిన మాస్టర్ కోలా పార్థు యాదవ్ తెలిపారు. అద్వైత్ అలంకృత్ వర్మ తమ్మిశెట్టి మనీష్ అక్షిత్ మరియు గుండరపు భీం రావు దాసరి సాత్విక్ మెడల్ సాధించడం జరిగింది.అదేవిదంగా బుక్కా అర్జున్ పటేల్ తదితరులు ద్వితీయ స్థానం తృతీయ స్థానం దక్కింది... మెడల్స్ సాధించిన వారందరినీ ఎనుగాల్ గ్రామ ఎంపిటిసి కోలా మల్లయ్య గారు మాజీ సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం గారు మాజీ ఉప సర్పంచ్ గుండరపు సతీష్ రావు గారు బీ ఆర్ యస్ మండల్ యువతా అధ్యక్షులు గూడ నరేందర్ గారు గ్రామ నాయకులూ కనిగాంటి వెంకటేశ్వర్లు నల్లెల వెంకన్న బాలచందర్ అభినందించారు.

## నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టాలి

### మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామపంచాయతీ నర్సరీలలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని మండల పంచాయతీ అధికారి, తిమ్మరాయిని పహాడ్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ అంబటి శ్రీధర్ రాజు అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ నర్సరీలలో మొక్కల పెంపకానికి ఉపయోగించే బ్యాగులలో మట్టిని నింపి మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. అలాగే వాటికి ప్రతిరోజు నీటిని అందిస్తూ సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేసిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ శ్రీదేవి, మల్టీపర్పస్ వర్కర్ పాషా, వనసేవక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవేన్సీ ఫిర్యాదులపై పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## -జిల్లా అదనపు కలెక్టర్

## (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్ (సూర్య): గ్రీవేన్సీ ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో ప్రజల నుండి 114 దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జామండ్లపల్లి గ్రామం చంద్రు తండా కు చెందిన ఆంగోతు లింగమ్మ తన తండ్రి మరణించి 15 సంవత్సరాలు అయిందని తహసిల్దార్ కార్యాలయం నుండి మరణ ధ్రువీకరణ పత్రము ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామ రేగడి తండా కు చెందిన గణేష్ తను డిగ్రీ పూర్తి చేసి ఉపాధి లేక ఇబ్బందిగా ఉన్నదని తన అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించగలరని కోరారు. బయ్యారం మండలం కోటగడ్డ గ్రామానికి చెందిన నల్లబెల్లి శ్రీనివాస్ తన గేదె మూడు





సంవత్సరాల క్రితం మరణిస్తే వివరాలు తెలిపి అధికారులకు తెలిపియుంటినని అట్టి గేదకు సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించగలరని కోరారు.గూడూరు మండలం చిన్న ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కమల గత ప్రభుత్వంలో తనకు గృహ లక్ష్మీ పథకం కింద ఇల్లు మంజూరు కాగా కొంత పనిని చేపట్టినానని అట్టి నిర్మాణముకు ఇప్పుడు ఇందిరమ్మ ఇంటిగా సాంక్షన్ చేసి తనను ఆర్థికంగా ఆదుకోగలరని కోరారు.ఈ ప్రజావాణిలో జడ్పీసీ.ఈ.ఓ రమాదేవి, సి.పి.ఓ సుబ్బారావు ఇతర జిల్లా అధికారులు, మండలాధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

## శ్రీ లలితా దేవి శివలింగ నంది మహాగణపతి సుబ్రమణ్యా స్వామి నవగ్రహ ప్రతిష్ట శోభాయాత్ర



మహబూబాబాద్, టౌన్ ఫిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య):మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులో నాగేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ లలితా దేవి శివలింగ నంది మహాగణపతి సుబ్రమణ్యా స్వామి ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు.మూడు రోజులపాటు ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుందన్ని, పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మూడు రోజులపాటు కార్యక్రమాలు జయప్రదం చేయగలరని, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి నాగేంద్ర స్వామి అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డేగల సత్యనారాయణ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం చండీయాగం అనేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న,గుడిబోయిన గోపి,గుంటి శ్రీధర్,గుడి పోయిన మాధవ్,బట్టు అంజయ్య,వెంకటేశ్వర్లు,విద్యాసాగర్, బొడ్ల మధుసూదన్ రావు,గాదం గోవర్ధన్,శ్యాంప్రసాద్ భారత,రమేష్, ఎరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న , వెలుగు శ్రావణ్,లోకేష్ వెంకటేష్, మహముద్,కార్తీక్ అరవింద్,మనోహర్ మల్లయ్య సరోజినీ విజయ,వెంకట్రావు నరసయ్య శ్రావణ్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగ మార్కండేయ జయంతి వేడుకలు



### మహా అన్నప్రసాద వితరణ... పురవీధుల్లో శోభాయాత్ర

ఆత్మకూరు :ఫిబ్రవరి12,(సూర్య న్యూస్): భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. సోమవారం పద్మశాలి సేవా భవనంలో వేద బ్రాహ్మణులచే మంత్రోచ్ఛరణల మధ్య భక్త మార్కండేయుని ఆహ్వానించి ఘనంగా పూజల నిర్వహించారు. భక్తులు మార్కండేయ పూజా విధానాన్ని కన్నుల పండుగలా ఆధ్యాంతం వీక్షించి తన్మయత్వం చేందారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా,లింగయ్యహాజరైనారు . అనంతరం మార్కండేయకు మహా నైవేద్యంగా సమర్పించిన మహా అన్న ప్రసాదాన్ని వచ్చిన భక్తులందరూ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులను మండల అధ్యక్షులు కులసంఘా పెద్దలు సన్మానించారు. అనంతరం భక్త మార్కండేయ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు .కార్యక్రమం లో సంఘుసభ్యులు, కులసంఘు పెద్దలు మహిళలు, యూత్ సభ్యులు కోలాటలతో డిజియో పాటలతో, నృతాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పాసికంటి రాజేంద్రప్రసాద్, సలహాదారుడు డాక్టర్ చంద్రమోహన్, మండల పద్మశాలి అధ్యక్షుడు వెల్దె వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు మార్త రంజిత్



కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రసాద్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి వేణు గోపాల్ ,ప్రధాన కార్యదర్శి మార్త కేదారి , కోశాధికారి అల్వాల రవి, కుల సంఘం పెద్దలు చిందం నరేందర్, పాపని రవీందర్,వెంగళదాసు వెంకటనర్సు, వడ్డేపల్లి రవి, కొంపెల్లి రవీందర్,యూత్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధ శరణాలయంలో
# శ్రీశివ్ రుద్వేద్ రెడ్డి జన్మదిన వేడుకలు



దేవరుప్పుల ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆకవరం సంతోష్ రెడ్డి – ప్రత్యూష దంపతుల కుమారుడు ఆకవరం శ్రీశివ్ రుద్వేద్ రెడ్డి మొదటి జన్మదినోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించి పండ్లు పంపిణీ చేశారు అనంతరం సీతారాంపురంలోని ప్రేమాసదన్ అనాథ వృద్ధ శరణాలయంలో అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, గ్రామ సన్నిహితులు కడారి అంజయ్య తీగల మురళి తీగల క్రిష్ణ దయ్యాల వెంకటేష్ బూరుగు మల్లయ్య గొడిశాల వీరేష్ బూరుగు అశోక్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి నూతన ఎస్ఐగా వడ్డే సందీప్



రాయపర్తి ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య): రాయపర్తి నూతన ఎస్సైగా వడ్డె సందీప్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై విజయ్ కుమార్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఎస్సైగా సందీప్ ఇక్కడికి బదిలీపై వచ్చాడు ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రత పరిరక్షణ కోసం పాటుపడతానన్నారు గంజాయి మట్కా వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతానన్నారు ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లైతే వారు ఎవరైనా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు శాంతిభద్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడినట్లైతే వెంటనే సమాచారం అందించాలని కోరారు.



## అమ్మాపురం విద్యార్థుల మృతదేహాలను సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ ప్రతినిధి. ఫిబ్రవరి. 12. మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఆదివారం ఈతకు వెళ్లి మృతి చెందిన ఇద్దరు చిన్నారులను కిన్నెర. జంపన్న (14) గంధం. యాకూబ్ మృతదేహాలను మాజీమంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు సందర్శించి పిల్లల తల్లిదండ్రులను ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినారు. దయాకర్ రావు గారితో. జడ్పిటిసి మంగళపల్లి. శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాములు గారు పాల్గొన్నారు

## రెండు రోజులు మిర్చి కొనుగోళ్లు బంద్
### మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు

కేసముద్రం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అధిక మొత్తములో మిర్చి నిలువలు ఉన్నందున, వ్యాపారస్తుల కోరిక మేరకు ఈనెల 13, (మంగళవారం) 14వ,తేదీ (బుధవారం) లలో మార్కెట్ లో మిర్చి కొనుగోల్లు బంద్ చేసినట్లు మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల15 వ, తేది (గురువారం) నుండి మార్కెట్ నందు యధావిధిగా మిర్చి కొనుగోళ్లు జరుపబడునని మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తెలిపారు.



## పట్టపగలే కిడ్నాప్‌కు యత్నం
### మహబూబాబాద్ లో కిడ్నాప్ కలకలం
### కిడ్నాప్ కు యత్నించిన వ్యక్తికి దేహశుద్ధి
### పోలీసులకు అప్పజెప్పిన స్థానికులు



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డులో గల వైయస్సార్ సెంటర్లో కిడ్నాప్ కలకలం రేపింది. సోమవారం పిల్లలను స్కూల్ నుంచి ఊరికి తీసుకెళ్ళే క్రమంలో తల్లి పిల్లలకు బట్టలు మార్చుతుండ గా 7 సంవత్సరాల చిన్నారి మూతి కి చేయి అడ్డు పెట్టి అపరిచిత వ్యక్తి కిడ్నాప్ కు యత్నంచాడు.స్థానికులు గమనించి కిడ్నాప్ కు యత్నించిన వ్యక్తి కి దేహశుద్ధి చేశారు.సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. వ్యక్తిని అదుపులోకి తీసుకొని సోదా చేయగా ప్యాంటు జేబులో ఓ కత్తి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అతన్ని పోలీసు స్టేషన్ తరలించారు.

## అభయ ఆంజనేయ స్వామి ఆలయం, ప్రధమ వార్షికోత్సవం...అన్నదానం
### హాజరైన పంచాయతీ స్పెషల్ అపిసర్ రఘు, గ్రామస్తులు, మహిళలు



ఏటూరునాగారం, ఫిబ్రవరి 12,( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రంలోని,ఓడవాడలో గల అభయ ఆంజనేయ స్వామి, దేవాలయం ప్రధమ వార్షికోత్సవంను,ఆలయ కమిటీ సభ్యులు మూడు,రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఎల్లాప్రగడ సూర్య నారాయణ శర్మ, మణిశర్మ ల ఆధ్వర్యంలో,మూడు రోజులుగా భక్తులు,కుటుంబ సభ్యులతో దర్శించుకుని,ప్రతి రోజు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, హోమం,నిర్వహించారు.నివేదనలు సమర్పించారు.హారతి కార్యక్రమం నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం చాలీసా పారాయణం చేశారు. విచ్చేసిన భక్తులు, జై శ్రీరామ్,జై హనుమాన్ అంటూ,తన్మయత్వం పొందారు. చివరిరోజు అయిన సోమవారం రోజున ఆలయ ప్రాంగణంలో, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అర్చకులు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ పంచాయితీ స్పెషల్ అపిసర్ రఘు,తో పాటు గ్రామస్తులు,మహిళలు సుమారు1500 మంది అన్నదానం స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు.ఇదే రోజున భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామిని, పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ సభ్యులు రమణయ్య, కార్తీక్, నాగేశ్వరరావు, వీరన్న, సతీశ్, పలువురు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పొన్నం బిక్షపతి గౌడ్‌కు బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందజేత
### హర్షం వ్యక్తం చేస్తున్న కుందనపల్లి వాసులు

టేకుమట్ల ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మారుమూల కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన సాహిత్య జాతీయ అవార్డు అందుకున్నట్లు ఆయన సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలోని సౌత్ ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ హాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కు బహుజన సాహిత్య జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం,కేరళ రాష్ట్రఅధ్యక్షురాలు కళారాణి చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ యొక్క అవార్డుకు







దేశ నలుమూలల నుండి వేలాదిమంది అవార్డు గ్రహీతలు హాజరయ్యారు.సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ గ్రామీణ స్థాయి నుండి మండల, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు అనేక సందర్భాలలో ప్రజా సమస్యలపై పోరాడుతూ బహుజనుల ముద్దుబిడ్డగా ఎదిగినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామంలోని గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అత్యుత్తమైన జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా రాష్ట్ర నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలని,రాబోయే రోజుల్లో సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు.

## అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ సాయిప్రశాంతి విద్యార్థుల హవా



దేవరుప్పుల ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య): ఇంటర్ డిస్ట్రిక్ట్ అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ విద్యార్థులు పలు విభాగాలలో మొదటి, తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. ఆదివారం జనగాజనగామ జిల్లా కేంద్రంలోని సాన్ మరియా హైస్కూల్ లో ఇంటర్ డిస్ట్రిక్ట్ (యాదాద్రి భువనగిరి, జనగామ సూర్యాపేట) అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జరిగిన అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో జూనియర్ విభాగంలో శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ మూడవ తరగతి కి చెందిన యామ శివ మొదటి స్థానంలో, సీనియర్ విభాగంలో ఐదో తరగతి కి చెందిన ఈదునూరి శ్రీహిత మూడవ స్థానాన్ని బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణతో పాటు పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## టీడబ్ల్యూజేఏ క్యాలండర్ ఆవిష్కరణ



మరిపెడ,ఫిబ్రవరి 12,మేజర్ న్యూస్(సూర్య):ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోషియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాంలెండర్ ను సోమవారం మరిపెడ మండల ఎస్ హెచ్ వో షేక్ తాహేర్ బాబా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణాలో ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల సాధన వారి గుర్తింపునకు ఏర్పాటు చేసిన యూనియన్ ఈ యూనియన్ అని గిరిజన, బంజార, అటవీ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటంలో ట్రైబల్ జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు.అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాల సహాయసాకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలలో రాష్ట్ర నాయకుడు బోడ శ్రీను నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ తిరుపతి నాయక్ కార్యవర్గసభ్యులు శ్రీకుమార్ నాయక్, ప్రవీణ్ నాయక్, మరిపెడ జర్నలిస్టు బోడపట్ల వెంకన్న,బోడ బాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మృతదేహాలను సందర్శించి నివాళులర్పించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ ప్రతినిధి. ఫిబ్రవరి .12. మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలో నిన్న పెద్ద చెరువులో ఈతకు వెళ్లి కిన్నెర. యాకన్న, గంధం. యాకూబ్ ఇద్దరు విద్యార్థుల మృతి చెందిన వార్త తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాన్ల. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు సందర్శించి వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపినారు తల్లిదండ్రులు పిల్లల కదలికలపై దృష్టి సాధించాలని సూచించారు. పిల్లల మృతదేహాలను చూసి చలించిపోయారు ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు వారి వెంట నిరంజన్ రెడ్డి గారు,, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ ,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి అమ్మాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాకతీయ కళాతోరణం ఓరుగల్లు ప్రజల ఆత్మగౌరవం




### ప్రభుత్వ లోగో మార్పును విరమించుకోవాలి

### లోగోను మార్చడం కాదు...పరిపాలనలో మార్పు చూపించండి

### బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : కాకతీయ రాజుల పరిపాలన దక్షతకు చిహ్నంగా ఏర్పడిన కాకతీయ కళాతోరణం ను తెలంగాణ రాష్ట్ర అధికారిక లోగో నుండి తొలగిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని తెలంగాణలోని కవులు, కళాకారులు, మేధావులు ముక్త కంఠంతో ఖండిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ తో కలిసి వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాకతీయ కళాతోరణం ఓరుగల్లు ప్రజల ఆత్మగౌరవం అలాంటి తోరణాన్ని మార్చాలని చూస్తున్నప్పుడు ఉమ్మడి జిల్లాలో పుట్టిన మంత్రి సీతక్క , కొండ సురేఖలు అడ్డుకోకుండా రేవంత్ రెడ్డికి వంత పాడడం ఏంటి అని ప్రశ్నించారు. పేగు వ్యాధితో ఎంతోమంది మరణిస్తుంటే దానిని కట్టడి చేసిన అనంతరం మరణించిన వారి జ్ఞాపకార్థం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నిర్మించిన చార్మినార్ ను ప్రభుత్వ అధికారిక లోగో నుండి తొలగిస్తామనడం పాలకుల అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఆరూరి రమేష్ మాట్లాడుతూ మార్పు జరగాలి అంటూ ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన కాంగ్రెస్ అధికారం చేపట్టిన అనంతరం ప్రజల అభీష్టాన్ని కాదని తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడం, నెంబర్ ప్లేట్లు మార్చడం, ప్రభుత్వ అధికారిక లోగోలను మార్చడమే పనిగా పెట్టుకున్నారు మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్ల కోసం పోరాడితే కృష్ణ నీటి పరివాహ ప్రాంతాన్ని ఇప్పటి ప్రభుత్వం కేంద్రానికి అప్ప చెప్పడం తెలంగాణ హక్కులను కాలరాయడమే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడడం కోసం కెసిఆర్ నల్గొండ సభ తలపెట్టారన్నారు. అప్పుడు తెలంగాణ కోసం ఎలాగైతే పోరాటం చేశామే ఇప్పుడు తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే అందుకు అదేవిధంగా ప్రజలను భాగస్వాములు చేస్తూ పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కూడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి,సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, మైనారిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నయీముద్దీన్, నాయకులు లక్ష్మీనారాయణ, రవీందర్, కేశవరెడ్డి, కుద్దూస్, శ్రీధర్ , జెండా రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రేశపల్లి జనార్దన్ పార్థివదేహానికి నివాళులు

దేవరుప్పుల ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రేశపల్లి జనార్ధన్ (80) సోమవారం ఉదయం పరమపదించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి జనార్ధన్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఓదార్చాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల కార్యదర్శి చింత రవి మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య రైతు కో-ఆర్డినేటర్ పోతిరెడ్డి లినారెడ్డి ఏఎంసి డైరెక్టర్ భాషిపాక బిక్షపతి నాయకులు అంజిల్ రెడ్డి రఫెల్ రెడ్డి నరసింహారావు అంజయ్య ప్రభాకర్ యాదగిరి రాములు మల్లేష్ రాజు మల్లాజి భాను అశోక్ నవీన్ కృష్ణ సోమయ్య తిరుపతి మల్లయ్య నర్సయ్య అంజయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి విద్యార్థిని కళ్లెపు శ్రీజకు జిల్లా ప్రథమ బహుమతి

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కవిత్వం

### విద్యార్థిని శ్రీజ, గైడ్ టీచర్ సుందర్‌కు ప్రశంసా పత్రం, షీల్ అందజేసిన డిఈఓ వాసంతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టిఎస్ కాస్ట్) ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తెలంగాణ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే వేడుకల్లో భాగంగా రీజినల్ సైన్స్ సెంటర్ హంటర్ రోడ్డు వరంగల్ లో నిర్వహించిన కవిత్వ పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కళ్లెపు శ్రీజ ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.జయ సోమవారం తెలిపారు. డిఇఓ వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ లు ప్రశంస పత్రము, షీల్ అందించి అభినందించారు. గైడ్ టీచరుగా జి. సుందర్ వ్యవహరించగా కొండి మాధవి, పిన్నింటి బాలాజీ రావు సహకరించారని తెలిపారు.బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డిఇఓ వాసంతి మాట్లాడుతూ ఉప్పరపల్లి విద్యార్థులు ప్రతి పోటీలో ముందంజ వేయడాన్ని ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన ఇవ్వాలన్నారు. ఇన్స్పైర్ లో ప్రథమ బహుమతి పొందిన అందె స్పందన, కవితల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కల్లెపు శ్రీజ, సైన్స్ ఫెయిర్ లో జిల్లా ద్వితీయ బహుమతి పొందిన అనుమాండ్ల భార్గవి, గైడ్ టీచర్లుగా వ్యవహరించిన పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ లను ప్రశంసా పత్రము మరియు షీల్డులతో డిఇఓ వాసంతి జిల్లా సైన్స్ అధికారి, డాక్టర్ కట్ల శ్రీనివాస్, వరంగల్ రీజినల్ సైన్స్ సెంటర్ డైరెక్టర్ రాకేష్, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు వెనిశెట్టి కృష్ణమూర్తి, బయోలాజికల్ సైన్స్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ లు సత్కరించి అభినందించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బాధ్యతయుతంగా పనిచేస్తాం



## కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి గొట్టిముక్కల రమాకాంత్ రెడ్డి

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విద్యార్థులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలా బాధ్యతయుతంగా పనిచేశారో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో అంతే బాధ్యతాయుతంగా పనిచేసి అధిక ఎంపీ సీట్లు పని చేస్తామని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి గొట్టిముక్కల రమాకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నియంకృత పాలనకు ప్రజలు చరమగీతం పాడిన విధంగానే దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలని అన్నారు.

రాబోయే పార్లమెంటే ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ అధిక స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకోవద్దామని దానికోసం విద్యార్థులు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీక్, రాష్ట్ర యూత్ సెక్రటరీ పల్లె రాహుల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమా వినయ్ కుమార్, రంగు సుదీర్ ,రాంకి గౌడ్, పరిణామ్ అరుణ్ రెడ్డి ,సేవాగ్ జన్ను పృథ్వి, కేయూ అధ్యక్షుడు పాషా, ఇంచార్జి ప్రేమ్ సుందర్ ,కేయూ నాయకులు కుమార్, రమేష్, టోని, వర్ధన్నపేట యూత్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, మండల అధ్యక్షుడు సతీష్, ఐన్నవోల్ మండల అధ్యక్షుడు జగన్, హాసన్ పర్తి మండల నాయకులు ప్రశాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కుటుంబానికి ఆర్థిక సహాయం

### స్నేహాన్ని మించిన బంధుత్వం లేదని నిరూపించిన పూర్వ విద్యార్థులు

### అడుగు ముందుకేసిన యూత్. కులవృత్తులు

ఆత్మకూరు ఫిబ్రవరి 12,(సూర్య న్యూస్): కులవృత్తిని నమ్ముకొని రాత్రింబవళ్లు కుటుంబ పోషణకు కష్టపడడంతో అనారోగ్య పాలై మృత్యువాత పడడంతో ఆ కుటుంబం అంత రోడ్డున పడ్డది. వివరాలలోకి వెళితే పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామానికి చెందిన పొనుగోటి రమణాచారి మృతుడు (32) భార్య శ్రీదేవి వీరికి ఒక కుమారుడు చరణ్ కూతురు సౌమ్యశ్రీ వృత్తి వడ్రంగి రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద ఆ కుటుంబ యజమాని అనారోగ్యంతో మృతి చెందడంతో పదవ తరగతి 2005 2006 సంవత్సర పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి మేమున్నమంటూ ఒక అడుగు ముందుకేసి ఆర్థిక సహాయాన్ని మృతుని కుమార్తెకు డిపాజిట్ చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో ఆ గ్రామానికి చెందిన తేజ యూత్ కులవృత్తుల సంఘాలు ఆ గ్రామంలో వివిధ శాఖలో పనిచేస్తున్న అధికార



సిబ్బంది వారి తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించారు.స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. పార్టీలకు అతీతంగా ఆ కుటుంబం పై చొరవ తీసుకొని ఆ మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

### డిఈ విజయ్ కుమార్

కేసముద్రం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి సబ్ స్టేషన్ లో ఈనెల 13వ తేదీన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఏర్పాటు చేసిన లోకల్ కోర్టు లో విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని డి ఈ విజయ్ కుమార్ బుధవారం డి ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ..ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడ కాని కన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర అంశాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు.ఈ అవకాశాన్ని ఇనుగుర్తి , కేసముద్రం మండలాలకు చెందిన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డి ఈ విజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి ఏఈ శశిధర్, కేసముద్రం ఏ ఈ రాజు పాల్గొన్నారు.

## వేతన వ్యత్యాసం తగ్గించాలి

### పిఆర్టియు కార్యదర్శి పసుల శంకర్ నేత



మహాదేవపూర్, ఫిబ్రవరి 12. మేజర్ న్యూస్ సూర్య: వేతన వ్యత్యాసం తగ్గించాలని భూపాలపల్లి జిల్లా పి ఆర్ టి యు తెలంగాణా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత అన్నారు, సోమవారం నాడు మహాదేవపూర్ మండలం లోని బ్రాహ్మణ పల్లి ఎస్ సి కాలనీ ప్రాథమిక పాఠశాల లో పి ఆర్ టి యు తెలంగాణ డైరీ ఆవిష్కరణ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రెండవ వేతన సవరణ కమిటీ ప్రభుత్వానికి చేసే సిఫారసులో వివిధ కేటగిరీలో ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసం తగ్గించాలని కోరారు,ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పండితుల మరియు వ్యాయామ ఉపాధ్యాయుల కోరిక మేరకు పనికి తగిన వేతనాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, ఇంటి అద్దె భత్యం గతంలో ఉన్నది కాకుండా ప్రస్తుతం వున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ప్రస్తుతం ప్రభుత్వం చెప్పినట్లుగా ఆరు నెలల కాలంలోనే పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఆయన కోరారు, ఆయనతోపాటు జిల్లా బాధ్యులు ఎల్కటి శరత్, జి.మల్లేశం అర్జున్,అశోక్, కుమారస్వామి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# గూడేపల్లిలో సింజంట వారి సెంట్రిగో ప్రాజెక్ట్ కార్యాలయం ప్రారంభం

రేగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య: సింజంట వారి సెంట్రి గో ప్రాజెక్ట్ కార్యాలయం ప్రారంభం మండలంలోని గుడేపల్లి గ్రామంలో సోమవారం జరిగింది.కంపెనీ టెర్రిటరీ మేనేజర్ ఎత్నాని వెంకటేష్,క్వాలిటీ మేనేజర్ వివేక్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయగా జోనల్ మేనేజర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన ఐపీఎమ్ మిర్చి సాగును గూడపల్లి గ్రామ రైతులు చేయడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకైక సెంటర్ ను ఈ గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు.ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం పూర్తిస్థాయి దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు.దీనివల్ల రైతుకు క్వింటాకు 2000 లాభం జరుగుతుందన్నారు. కావున రైతులందరూ మిర్చి అమ్మకాలకు సింజంటా వారి సెంట్రిగో ప్రాజెక్టు ను వేదికగా చేసుకోవాలని కోరారు. అనంతరం మిర్చి సాగుపై రైతులకు మరింత అవగాహన కల్పించారు.

### హర్షం వ్యక్తం చేసిన రైతులు:

ఆరుగాలం కష్టం చేసి పండించిన మిర్చి లో దళారులకు భాగం ఇవ్వాల్సి



వచ్చేదని ఈ ప్రాజెక్టు ద్వారా తమకు మేలు కలుగుతుందని ఆ గ్రామ రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగంపల్లి ప్రసాద్ రావు,బిజినెస్ మేనేజర్ కొండ భరత్, సెంట్రిగో మేనేజర్ అనిల్ శాస్త్రి,సీడ్ మేనేజర్ మధు కిరణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మేడిగడ్డకు ముఖ్యమంత్రి హోదాలో
# మొదటి సారి రేవంత్ రెడ్డి

## మంత్రులు, ఎమ్మెల్యేల సందర్శన
## ఏర్పట్లను పరిశీలించిన కలెక్టర్ ఇంటెలిజెన్స్ డీజి

మహదేవపూర్, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మి )ప్రాజెక్టు కు మంగళ వారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి రానున్నారు.సిఎం తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు సందర్శించనున్నారు.గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం లో భాగమైనమేడిగడ్డ ( లక్ష్మి) బ్యారేజి కొన్ని పిల్లర్లు కుంగిపోవడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయంశం కాగా ఆ ప్రాజెక్టు నిర్మాణంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరింగిందని అప్పటి





బి ఆర్ ఎస్ ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ దుమ్మెత్తిపోయడమే కాకుండా ప్రాజెక్టు నిర్మాణ లోపాలను ఎత్తి చూపెందుకు మంత్రుల తో పాటు ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అందరిని ప్రాజెక్టు సందర్శనకు తీసుకుపోతనని అసెంబ్లీ లో ప్రకటించారు.ఈ నేపథ్యంసోమవారం నాడు మేడిగడ్డ వద్ద జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా, ఇంటెలిజెన్స్ డి జి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే లు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు,పవర్ ప్రజెంటేషన్ మీడియా పాయింట్, సభాప్రాంగణం,పనులను పరిశీలించారు.మేడిగడ్డకు సిఎం వస్తున్న సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.వారి వెంట కాటారం డిఎస్పీ రాంమోహన్ రెడ్డి. మహాదేవపూర్ సి ఐ రాజేశ్వర్ రావు, ఇరిగేషన్ అధికారులు, ఎల్ ఎన్ టి సంస్థ ప్రతినిధులు పలు శాఖల అధికారులు వున్నారు,




# రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి

## రజక వృత్తిదారుల సంఘం
## రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి మదార్

కురవి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి మదార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కురవి మండల కేంద్రంలో పూసపాటి మహేష్ అధ్యక్షతన రజక వృత్తిదారుల సంఘం మండల సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మదర్ పాల్గొని మాట్లాడుతూ, బీసీ రుణాలలో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.లాండ్రీ వర్కర్స్ కు మోపైడ్ వాహనాలు ఇవ్వాలని, ఇనాం, అసైన్మెంట్ భూములకు రక్షణ ఏర్పాటు చేయాలని ఉచిత విద్యుత్ నుండి 2 నుండిఎల్టి 4 లకు మార్చాలని వారుసందర్భంగా కోరారు.వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై పెట్టాలని వారు డిమాండ్ చేశారు. రజక ఫెడరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేసి పాత జీవోలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు పరచాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహ-బాద్ జిల్లా చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ మాట్లాడుతూ, చేతి వృత్తిదారులందరూ సమస్యలపై ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా పోరాడి వారి హక్కులను సాధించుకోవాలని, వృత్తిదారులకు వృత్తిదారులందరూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయ రంగాల్లో ముందంజలో ఉండాలని, వాటి సాధన కోసం వృత్తిదారుల సంఘాలు అనునిత్యం పోరాడుతూ ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుగ్గి లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం సారయ్య జిల్లా ఉపాధ్యక్షులు వరి పెల్లి పూర్ణ, జిల్లా సహాయకారదర్శి పొడగంటి శేఖర్, కురవి మండల నాయకులు అక్కెనపల్లి లింగన్న, మామిడాల భద్రయ్య, పూసపాటి మహేష్, పోచారం వెంకన్న, నరేష్, వీరంపల్లి పృథ్వీరాజ్ , అక్కెనపల్లి మధు, పోచారం దాస్, కందగట్ల శివ, అక్కనపెల్లి కిషోర్ వివిధ గ్రామాల రజకసంఘ నాయకులు పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల నాయకుడు శ్రీకాంత్ కుటుంబానికి పరామర్శ

## భూపాలపల్లి నియోజకవర్గం బిజెపి
## సోషల్ మీడియా కన్వీనర్ రామచంద్ర రావు

టేకుమట్ల ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన బీజేవైఎం యువ నాయకుడు పారిపెల్లి శ్రీకాంత్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గం బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు సోమవారం వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ఆర్థిక సాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ సాధారణ ఎన్నిక ల్లో పారిపెల్లి శ్రీకాంత్ బిజెపి పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేశారని ఆయన చేసిన సేవలు పార్టీ ఎల్లప్పుడు గుర్తు చేసుకుంటుందని ఆయన లేని లోటు ఎవరు కూడా తీర్చలేరు అని అదేవిధంగా శ్రీకాంత్ మరణం భారతీయ జనతా పార్టీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన అన్నారు. బీజేవైఎం యువ నాయకుడు పారిపెల్లి శ్రీకాంత్ భారతీయ జనతా పార్టీ లో ముఖ్య భూమిక పోషించేవాడని, శ్రీకాంత్ లేని లోటు ఎవరు తీర్చలేనిదని, శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని



అధైర్య పడకూడదని వారి కుటుంబానికి ఏ సమస్య ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులందరూ అండగా ఉండి తీరుస్తారని భూపాలపల్లి నియోజకవర్గ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రాజేందర్, శ్యామ్, బిజెపి అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 12,( మేజర్ న్యూస్ సూర్య ): ఏఐసీసీ మహిళ ప్రధాన కార్యదర్శి,పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క,ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సూచనలమేరకు నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, అధ్యక్ష తనలో మండల అధ్యక్షులు చిటమట రఘు, ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, మాట్లాడు తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, అదేవిధంగా ప్రతి నెల 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ,ఆరు గ్యారంటీ పథకాలలో ఈ రెండు సంక్షేమ పథకాలను, ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణు లు, ప్రజల్లోకి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన, కల్పించాలని, అదేవిధంగా అధికారులకు ప్రజలు పథకాలకు సంబందించిన పత్రాలను, సమర్పించి సర్వేకు వచ్చిన అధికారులకు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామగ్రామాన సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, చామర్తి కిషోర్,పిఏసీఎస్ వైస్ చైర్మన్ మండల ఉపాధ్యక్షులు చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మాడుగురి ప్రసాద్,మండల



ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, బ్లాక్ యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్, చామర్తి కిషోర్, కొయ్యల రంజిత్, బూర చేరాలు, సప్పిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి




## ఆంధ్రతో దొంగ ఒప్పందాలు చేసుకున్నది కెసిఆరే

## స్వప్రయోజనాల కోసం రాష్ట్ర హక్కులు కాలరాశారు

## ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతికి తెరలెపారు

### కాంగ్రెస్ కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట రామ్ నర్సింహారెడ్డి

### కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: కెసిఆర్ స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల హక్కులను కాలరాసి ఆంధ్ర నాయకులతో దొంగ ఒప్పందాలు చేసుకున్నారని కాంగ్రెస్ కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట రామ్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ లోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకట రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి నుంచి ప్రజలను దృష్టి మరల్చడానికి నల్గొండలో సభ పెడుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఫలితమే పార్లమెంట్ ఎన్నికలోనూ పునరావృత్తం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.రైతులకు కెసిఆర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ పీఏసీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, పార్లమెంట్ కోఆర్డినేటర్ పోలేపాక అశోక్, సంపత్ యాదవ్, పుల్లా రవీందర్, బాడిశ సతీష్, రాంరాజు, మురళీవెంకట్, స్వామి, అంబురవంకట్, , తోకల జగన్, వెంకన్న, మండల యూత్ చరణ్, గొర్రె కిరణ్, డివిజన్ అధ్యక్షులు కిరణ్,రఘు, ప్రేమ్, సునీల్, బల్ళ్కురి శ్రీను,ఉదయ్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య కథనానికి స్పందన

### చేతి పంపు బోరున విలపిస్తుంది అనే శీర్షికకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ స్పందన

### చేతి పంపు రిపేర్ దిశగా అడుగులు

రేగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య : సూర్య కథనానికి అధికా రులు స్పందించారు.గత శుక్రవారం చేతి పంపు బోరున విలపిస్తుంది అనే వార్త సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. దీంతో తిరుమలగిరి గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని సోమవారం చేతి పంపు రిపేరు పనులు చేపట్టారు.తిరుమలగిరి ఆర్చి వద్ద భూపాలపల్లి పరకాల రహదారి కి అనుకుని ఉన్న చేతి పంపు ఎన్నో ఏళ్లుగా బాటసా రులకు, వాహనదారులకు, మంచి నీటి అవసరాలు తీర్చేది.




కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో చేతి పంపు నేల వాలింది. దీంతో ఓ బాటసారి స్థానిక సూర్య విలేఖరి కి చేతి పంపు తన లాంటి బాటసారులకు ఏవిధంగా ఉపయోగపడేదో వివరించి తన ఆవేదన వ్యక్తం చేయడంతో ఆ చేతి పంపు పై కథనాన్ని రాయడంతో స్పెషల్ ఆఫీసర్ ఎఫ్ ఆర్ వో నాగరాజు దాని రిపేరు పై దృష్టి పెట్టి పనులు చేపట్టారు.దీంతో తిరుమలగిరి గ్రామ ప్రజలు, వాహనదారులు స్పెషల్ ఆఫీసర్ నాగరాజు ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని మోడీ, రాష్ట్రపతి ముర్ముతో

### ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు కలిసే అరుదైన అవకాశం



కురవి,ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): పరీక్షలపై చర్చ, విహారయాత్రల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ ఎం ఆర్ ఎస్ సొసైటీ వారిచే తెలంగాణ రాష్ట్రం నుండి పదిమంది విద్యార్థినిలు ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయబడిన వారిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి భారత రాజధాని ఢిల్లీకి వెళ్లడం జరిగింది. వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ తో విద్యార్థినిలు పరీక్ష పై చర్చలో పాల్గొనడం జరిగినది. ఈ అవకాశం దొరకడం ఎంతో సంతోషాన్నిచ్చిందని విద్యార్థులు తెలియజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నుకలిసి విందు చేయడం సువర్ణ అవకాశం గా విద్యార్థులు భావించారు. భారత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా ను కలవడం జరిగినది. రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతి విద్యార్థికి బహుమతులను అందుకునే భాగ్యాన్ని కలిగినందుకు విద్యార్థి తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ప్రధానమంత్రి సంగ్రాలయం, నేషనల్ సైన్స్ సెంటర్,' జూ' పార్క్ ను, ఇండియా గేట్, సందర్శించారు. ఇంత గొప్ప అవకాశాన్ని కలిగించిన ఉపాధ్యాయినులు ఇందిరా, మద్దాల్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజే శారు. గిరిజన విద్యార్థుల జాతీయ విద్యా సంస్థ డిప్యూటీ కమిషనర్ ఈ శరత్ నాయక్ ఐఏఎస్, తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరీ డాక్టర్ ఈ. నవీన్ కొలాన్ ఐఏ ఎస్ కు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

### మంత్రి సీతక్కకు దేవాదాయ శాఖ మంత్రి

# కొండ సురేఖకు కృతజ్ఞతలు

### అందరి సమన్వయంతో మహా జాతరను విజయవంతం చేద్దాం

### నూతన మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరేం లచ్చు పటేల్



తాడువాయి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య: అందరి సమన్వయంతో మహా జాతరను విజయవంతం చేద్దామని నూతన మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేమ్ లచ్చు పటేల్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఈ జాతరకు నాపై నమ్మకంతో నన్ను గుర్తించి ట్రాస్ట్ బోర్డు చైర్మన్ గా నియమించిన పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకంతో నన్ను చైర్మన్ గా నియమించినందుకు మహా జాతరను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, పూజారులతో కలిసి విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలి

### సేవాలాల్ సేన డోర్నకల్ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్



మరిపెడ,ఫిబ్రవరి 12,మేజర్ న్యూస్(సూర్య):సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని డోర్నకల్ సేవాలాల్ సేన ఇచ్చార్జి భూక్య నరేష్ నాయక్ కోరారు.సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో మాకుల దేవస్థానం వద్ద జయంతి వేడుకలకు సంబంధించి వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ గారి 285 వ జయంతి వేడుకలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా సేవాలాల్ జయంతి వేడుకలను భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవు దినంగా ప్రకటించగా.. అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని, నియోజకవర్గానికి రూ.20లక్షలు కేటాయించాలన్నారు. జయంతి వేడుకలలో ప్రతి ఒక్క బంజారా బిడ్డ పాల్గొనాలని, అలాగే హర్ ఘర్ లగాడో భోగ్ అంటే ప్రతి బంజారా బిడ్డ ఇంటి ముందు సేవాలాల్ మహారాజ్ స్మరిస్తూ భోగ్ నిర్వహించాలని అన్నారు.ఆరోజు సెలవు గనుక ఇవ్వకపోతే బంజారా ఉద్యోగస్తులందరూ సెలవు పెట్టుకోవాలని అన్నారు. జయంతి కరపత్రాల ఆవిష్కరణ చేసి రేపటి నుండి అన్ని మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు కరపత్రాలను ఆవిష్కరణ చేయాలని సూచించారు.

# ఎల్లమ్మగడ్డ తండాను గ్రామ పంచాయతీ చేయండి



### తండాలను పంచాయతీల ఏర్పాటులో అన్యాయం వచ్చే స్థానిక ఎన్నికల్లోపు ప్రక్రియ పూర్తిచేయండి

పాలకుర్తి, పిభ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య): పాలకుర్తి మండలంలోని అయ్యాంగారిపల్లి గ్రామశివారు లోని ఎల్లమ్మగడ్డ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేయాలని ఆ తండా, దాని చుట్టుపక్కల తండా వాసులు సోమవారం జనగామ జిల్లా కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు మొరపెట్టుకున్నారు. ఎల్లమ్మగడ్డ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేసి దీని చుట్టు పక్క తండాలైన బాబునగర్ తండా, దుర్గయా తండా, వెంకటి తండాలను దీనిలో కలపాలని ఆ తండాల వాసులు సూచించారు. గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఆవిర్భావ ఏర్పాటులో తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా తండాను గ్రామ పంచాయతీగా గుర్తించి ఏర్పాటు చేయకుండా గత ప్రభుత్వం అన్యాయం చేసిందని వాపోయారు. ఇప్పటి ప్రభుత్వమైనా మా మొర ఆలకించి స్పందించి మా తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని, లేకుంటే మాత్ర గ్రామ పంచాయతీ అయిన బొమ్మెరలోనైనా పునర్విలీనమైనా చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆ తండాల గిరిజనులు బి. రమేష్,బి.నరేష్, ఎల్. రాజేందర్, బి. వెంకన్న, బి. బిక్కు, బి. యాకయ్య, ఎల్.సురేష్, బి. రవి,ఎల్. రమేష్, జి.బిక్కు,బి. చిరంజీవి,కిషన్,బి.రాజు,బి.బిచ్చ, బి శ్రీనివాస్,ఎల్.సునీల్, ఎల్. లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొత్తపెల్లి రాం చంద్రమూర్తి



చిట్యాల, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్: చిట్యాల మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొత్తపెల్లి రాం చంద్రమూర్తి (ప్రజా తంత్ర), ఉపాధ్యక్షుడుగా కాట్రేవుల ఐలయ్య (ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శి చింతల మహేందర్ (నమస్తే తెలంగాణ), సహాయ కార్యదర్శిగా గుర్రం శంకర్, కోశాధికారి వెల్దండి సత్య నారాయణ (నవతెలంగాణ), సలహా దారులు గజనాల మహేందర్, పుల్ల రవి తేజ, కార్యవర్గ సభ్యులుగా సామల ధనంజయ, కోడెల సదానందం (సూర్య), చింతల రాజశేఖర్, బోల్ల రాజేందర్, మోకిడి సతీష్ లను ఎన్నుకున్నారు.

## పాలకుర్తి సీఐగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్

### పాలకుర్తి ఎస్సైగా ప్రసన్న కుమార్ బాధ్యతల స్వీకరణ



పాలకుర్తి, పిభ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య ): పాలకుర్తి సిఐగా పని చేసిన విశ్వేశ్వర్ ధర్మ సాగర్ కు బదిలీపై వెళ్ళగా మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పోలీసుస్టేషన్‌లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ శాఖపరమైన బదిలీలలో భాగంగా సోమవారం జనగామ జిల్లాలోని పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో సిఐ గా బాధ్యతలు స్వీకరించారు. అలాగే పాలకుర్తి ఎస్సైగా పనిచేసిన తాళ్ల శ్రీకాంత్ విఆర్ కు అటాచ్డ్ గా వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ప్రసన్న కుమార్ పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



చిట్యాల, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్: భక్త మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్కూరి నరేందర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం స్థానికులకు పండ్లు, మిఠాయి లు పంచారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సామల రాజేందర్, కొక్కుల రాములు, మాచర్ల సంజీవ్, చింతకింది సంపత్, చింతకింది దశరథం, ఖ్యాతం మార్కండేయ, నాగుల రమేష్, వెల్దండి సత్యనారాయణ, చింతల మహేందర్, లకుమ్ చంద్రమౌళి, ఈగ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



కాటారం, ఫిబ్రవరి 12, మేజర్ సూర్య న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల రెడ్డి అన్నారు. కాటారం మండలం గంగర గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014లో అధికారం చేపట్టి నుండి ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయుష్మాన్ భారత్, ముద్ర లోన్లు, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి ఆవాస యోజన లాంటి పథకాలపై అవగాహన కల్పించారు. రైతు కుటుంబాలకు సంవత్సరానికి 6000 రూపాయలు వారి ఖాతాలు జమ చేస్తున్నారని అన్నారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం చేసిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి అని అన్నారు. బిజెపిని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బంధం మల్లారెడ్డి, రాజిరెడ్డి, వెంకట్ గౌడ్, సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరే సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక



చిట్యాల, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్: ఆరే సంక్షేమ సంఘం మండల కమిటిని సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా తొర్నే రాజు, అధ్యక్షులు గా లాండే సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా గుండెకారి రమేష్ కుసుంబ సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా లింగంపెల్లి రమేష్, కోశాధికారి గా పేరువాల రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా లటిక రవీందర్, డోబిడి శ్రీనివాస్, ఇజ్జిగిరి సాంబయ్య, ముఖ్య సలహాదారులుగా మోర్తేల రాజేందర్, అడగాని శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు